రామాలయానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

విశాలాంధ్ర-దుగ్గిరాల : పెనుమూలి గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన రామాలయానికి గురువారం ఎమ్మెల్యే ఆర్కే లక్ష ఆర్థిక సహాయాన్ని వైసీపీ నాయకుల ద్వారా అందజేశారు. గతంలో ఈ రామాలయ నిర్మాణ భూమీ పూజా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆర్కే తన వంతుగా ఈ నూతన రామాలయానికి సహాయం చేస్తానన్న మాట ప్రకారం రామాలయ కమిటీ సభ్యులకు లక్ష రూపాయలు అందించారు. శ్రీ రామనవమి సంధర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, ఎంపీటీసీ సభ్యురాలు షేక్ సల్మా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రమేష్, నాయకులు కొరిటాల సురేష్, డీవీఆర్ అన్నాబత్తుని బుషయ్య, కంఠంరాజు కొండూరు, ఎంపీటీసీ షేక్ సుభాని, తియ్యగూర రవీంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ బాస్సరావురి రాంబాబు, కోటేశ్వరరావు, కుసుమ, రంగారెడ్డి, శేషిరెడ్డి, షేక్ జానీ బాషా, ఆత్మకూరి నాగేశ్వరరావు, కర్ఫీరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు స్వధర్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో 'ధర్మజ్యోతి 2023' పురస్కార ప్రదానోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు : స్వధర్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో ధర్మజ్యోతి 2023 పురస్కార ప్రధానోత్సవ సభ స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై జరుగు తుందని సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు కొర్రపాటి రామారావు, తూను గుంట్ల సుందర రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పూర్వ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని స్వర్గీయ గుమ్మడి రాధాకృష్ణమూర్తి కుమారుడు గుమ్మడి రమేష్ చంద్ర 'ధర్మజ్యోతి 2023' పురస్కారాన్ని స్వీకరిస్తారని తెలియజేశారు.

కేఎల్ విశ్వవిద్యాలయంలో ఫ్లాష్ మాబ్



విశాలాంధ్ర-తాడేపల్లి : భావ, భాష వ్యక్తీకరణ చేయడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలు వెలికితీయవచ్చునని కేఎల్ విశ్వవిద్యాలయం బీఏ ఐఏఎస్ విభాగం అధిపతి డాక్టర్ వెంకటేశ్వర కుమార్ అన్నారు. బుధవారం విద్యార్థులు నిర్వహించిన ఫ్లాష్ మాబ్ కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడారు. ఈ నెల 31న జరగబోయే జాతీయస్థాయి సాంస్కృతిక యువజనోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులు ఈ ఫ్లాష్ మ్యాబ్‌ను నిర్వహించినట్లు తెలిపారు. ఫ్లాష్ మాబ్‌ను విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులను విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వీసీ డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, బీఏఐఏఎస్ విభాగ డిప్యూటీ అధిపతి డాక్టర్ అనిల్, డాక్టర్ ఆర్.సాయికుమార్‌లు విద్యార్థులను అభినందించారు.

వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక మారుతీ నగర్‌లోని శ్రీ కంచి కామకోటి పీఠ మారుతి దేవాలయ ప్రాంగణం నందు శ్రీరామ నవమి సందర్భంగా 40 మంది దంపతులతో సామూహికంగా శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా గురువారం జరిగింది. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణం దర్శించి స్వామివారి ఆశీస్సులు పొందిన అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ గావించారు. కల్యాణోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు కొర్రపాటి రామారావు, గణపతి, నాద శ్రీనివాసరావు, షాలినీ డెకార్స్ అధినేత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు సరకుల పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న ప్రభుత్వ అంధత్వ, వికలాంగుల వసతి గృహంలో ఉన్న విభిన్న ప్రతిభావంతులకు మానవత సేవా సంస్థ వారికి రోజువారీగా అవసరమైన సరుకుల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. అంధత్వ, వికలాంగుల యిన విద్యార్థులు మాట్లాడుతూ మేనరికంలో సంబంధాలు చేసు కోవడమే తమ జీవితాలు ఇలా అయిన నేపథ్యంలో ఇకనుంచి ఎవ్వరూ కూడా మేనరికపు పెళ్లిళ్లు చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రవ ంలో పావులూరి సుధ, ఎన్.రామారావు, వై.రమణ బాబు, పి.గురు వారెడ్డి, జలీల్ అహ్మద్, టి.ఉమా మహేశ్వరరావు, వి.సుబ్రహ్మణ్యం, ఆర్.శ్రీనివాసరావు, వై.సాయికుమార్, వార్డెన్ ఎల్లయ్య పాల్గొన్నారు.

నాలుగో రోజుకు రిలే నిరాహార దీక్షలు

దీక్షలకు ఏఐటీయూసీ మద్దతు

విశాలాంధ్ర-మంగళగిరి: ఎయిమ్స్‌లో నాలుగేళ్లుగా పనిచేసిన సెక్యూరిటీ గార్డ్స్ 71 మందిని అక్రమంగా తొలగించడానికి నిరసిస్తూ ఎయిమ్స్ సెక్యూరిటీ అసోసియేషన్ కమిటీ, సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎయిమ్స్ గేటు వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి నాల్గవ రోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని ఎయిమ్స్ ఆటో



యూనియన్ నాయకులు ఎంవి సుబ్బారావు ప్రారంభించారు. అదేవిధంగా ఏఐటీయూసీ నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సెక్యూరిటీ గార్డ్స్ చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అన్నవరపు ప్రభాకర్ అధ్యక్షతన నాయకులు మాట్లాడుతూ తొలగించిన సెక్యూరిటీ గార్డ్స్‌ను వెంటనే ఎయిమ్స్ అధికారులు స్పందించి పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు సంఘటితంగా ఉండి పరిష్కారం అయ్యేవరకు ఆందోళన చేయాలని కోరారు. అందుకు ఏఐటీయూసీ పూర్తి మద్దతు తెలియ జేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అన్నవరపు ప్రభాకర్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.దుర్గారావు, ఏఐటీయూసీ నాయకులు గంజి వెంకయ్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుమంచి రామారావు, బీసీ సంఘం నాయకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు. దీక్షా శిబిరంలో కె.వెంకట్రావు, టి.రాంబాబు, టి.రాంబాబు, ఎం.ఆశీర్వాదం, ఏ సుధాకర్ పాల్గొన్నారు. ఎయిమ్స్ సెక్యూరిటీ అసోసియేషన్ నాయకులు జి కోటేశ్వరరావు, పి శివశంకర్, పి సాంబశివరావు, ఆర్ రంగారావు, కే బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

నగర సమగ్రాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు నగర సమగ్రాభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. అందులో భాగంగా నగరంలోని అన్ని ప్రాంతాలతో పాటు ప్రధానంగా చెన్నై, హైదరాబాద్ మహా నగరాల నుంచి గుంటూరు నగరంలోకి ప్రవేశించే చుట్టుగుంట జంక్షన్‌ను రాష్ట్రానికే ఒక రోల్ మోడల్‌లా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని సంకల్పించినట్లు ఆయన వెల్లడించారు. చుట్టుగుంట ప్రాంతంలో భక్తుల కొంగు బంగారంగా వెలిసిన పోలేరమ్మతల్లి దేవస్థానం, గుడిని ఆనుకుని సహజసిద్ధంగా ఏర్పడిన చెరువు అభివృద్ధితో పాటు..దాని చుట్టూ ఉన్న వాకింగ్ ట్రాక్‌ను ఆధునీకరించి, క్రీడలు, వ్యాయామం, యోగా చేసుకునేందుకు వీలుగా తీర్చిదిద్దడంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు అప్పిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కార్పొరేటర్లతో, కార్పొరేషన్ అధికారులతో కలిసి చుట్టుగుంట ప్రాంతాన్ని, వాకింగ్ ట్రాక్‌ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో ఇనుమడింప చేసేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్పొరేటర్లు అడకా పద్మావతి, అచ్చాల వెంకటరెడ్డి, షేక్.రోషన్, గురవయ్య, అందుగుల సంతోష్, ఆచారి, వైసీపీ సీనియర్ నాయకులు అంగడి శ్రీనివాసరావు, కుమ్మర కోటేశ్వరరావు, అడకా శ్రీనివాసరావు, సూరసాని వెంకటరెడ్డి, సింగు నరసింహారావు, ఈఈ సుందర రామిరెడ్డి, డీఈఈ రమేష్‌బాబు, ఏఈ నాగవేణి, కాంట్రాక్టర్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరామనవమి శోభాయాత్ర

విశాలాంధ్ర-గుంటూరు : శ్రీరామ నవమి సందర్భంగా గుంటూరు నగరంలో శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శోభాయాత్ర కనుల పండుగగా జరిగిందని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ తెలిపారు. రామరాజ్య స్థాపనకై, రామదండు మేమంటూ, ఉప్పెనలా భక్తులు యాత్రలో పాల్గొన్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధర్మచరణ్ మాట్లాడుతూ ఈ శోభాయాత్రను రాజకీయ ప్రముఖులతో కలసి జెండా ఊపి ప్రారంభించే అవకాశం తనకి రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. హిందువులు ప్రతి సంవత్సరం జరుపుకునే అత్యంత పవిత్రమైన పండుగలలో శ్రీరామ నవమి ఒకటని అన్నారు. మహా విష్ణువు ఏడవ అవతారంగా చెప్పే శ్రీరాముని జన్మదినాన్ని ఇంత వైభవంగా జరుపుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. భవిష్యత్‌లో కూడా మరింత ఘనంగా ఈ శోభాయాత్రను నిర్వహించాలని, తాను ఎప్పుడు ఈ కార్యక్రమాలకు అండగా ఉంటూ ఆర్థిక తోడ్పాటును అందచేస్తానని ఉత్సవ సమితికి ధర్మచరణ్ హామీ ఇచ్చారు.

గోరంట్లలో ఘనంగా నవమి వేడుకలు

గుంటూరు రూరల్ పరిధిలోని గోరంట్ల గ్రామంలో గల రామాలయం దేవస్థానంలో మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల వద్ద ఆశీర్వచనాలు స్వీకరించి, శ్రీ సీతారామ కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ కావటి మాట్లాడుతూ శ్రీ రాముడి సద్గుణాలు ప్రతిఒక్కరికి ఆదర్శమని, రామాయణం భారతీయ సాహితీ రచనలలో ఆదికావ్యంగా చెప్తారని, రామాయణం విన్నా, రాముని చరిత్ర తెలుసుకున్న అది మన జీవితానికి గొప్ప ముక్తిమార్గాన్ని చూపిస్తుందన్నారు. తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ రాముడు నడిచిన దారి, నమ్ముకున్న ధర్మం, గుణగణాలు ఆయనను సాక్షాత్తు దేవుడి అవతారంగా నిలబెట్టాయని అన్నారు. యర్రంశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్నా లక్ష్మీనారాయణ, తాళ్ళ వెంకటేష్ యాదవ్, తాళ్ళ నాగరాజు, కనకారావు, కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మ, యర్రంశెట్టి సూరి, గుడి సతీష్ కుమార్, గాజుల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ సహకారంతో అన్నదానం

విశాలాంధ్ర-తాడేపల్లి : శ్రీరామనవమి పండుగ శుభ సందర్భంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు ఆధ్వర్యంలో గురువారం తాడేపల్లి సలాం సెంటర్ రామాలయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అద్దంకి మురళి, ఓలేటి రాము, చిన్నపోతుల సుబ్బారావు, ఇట్టా భాస్కర్, బి.శ్రీనివాస్ రెడ్డి, బెజ్జం రామకృష్ణ, కంచర్ల శివప్రసాద్, వేముల దుర్గారావు, రాంప్రసాద్, సింహాచలం, ప్రసాదు రసిద్దిన్, సౌకౌత్ ఆలి, జి.నాగేశ్వరావు, కేటీవి ప్రసాద్, తాడిబోయిన భాస్కర్, తాడిబోయిన గోపి, దర్శి హరికృష్ణ, కంభం సాయిచంద్, బాలు, అన్నే కుసుమ, పత్తిరిపల్లి కృష్ణవేణి, విశాల, అమ్మ పద్మ, మాలిక తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ చిరు, తృణధాన్యాల అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఫిరంగిపురం : అంతర్జాతీయ చిరు, తృణధాన్యాల సంవత్సరం-2023 పురస్కరించుకొని జాతీయ ప్రకృతి వైద్య సంస్థ మినిస్ట్రీస్ ఆఫ్ ఆయుష్ ప్రభుత్వ శాఖ, పూణే వారు, త్రిగుణ నేచర్ క్యూర్ యోగా క్లినిక్ వారి ఆధ్వర్యంలో దినాపూర్ క్యాంపస్‌లోని అంబేద్కర్ ఆడిటోరియంలో గురువారం చిరుధాన్యాలపై అవగాహన, వక్తృత్వపు పోటీలు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా త్రిగుణ హెల్త్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఉమా సుందరి, త్రిగుణ హెల్త్ ట్రస్ట్ కో-ఆర్డినేటర్ అమరేశ్వర రావు, రూరల్ క్రిస్టియన్ జూనియర్ కళాశాల సెయింట్ జావియర్ కళాశాల సిబ్బంది, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. డాక్టర్ ఉమాసుందరి మాట్లాడుతూ యుక్త వయస్సులో వచ్చే వ్యాధులు, అధిక ఒత్తిడి, జ్ఞాపకశక్తి పెరగడానికి చిరుధాన్యాలు అనేవి మన దైనందిన జీవితంలో చాలా అవసరమని అన్నారు. వాటిలో రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, సామలు వాటి పోషక విలువల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో వివరించి చెప్పారు. వీటి ప్రాముఖ్యత గురించి పిల్లలందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. చిరుధాన్యాల తయారీ విధానం వాటి వలన ఉపయోగాలు, వాటి వలన సమాజంలో జరిగే కాలానుక్రమ మార్పులు వీటి గురించి వివరంగా వర్ణించడం జరిగింది.

కనులపండువగా శ్రీ రామ నవమి

విశాలాంధ్ర-మంగళగిరి : నగర పరిధిలో శ్రీరామ నవమి వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. భక్తుల రామనామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. నగరంలోని ద్వారకా నగర్‌లో యాదవ సంఘం వారి శ్రీ కోదండ రామాలయం ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణోత్సవంలో నల్ల గౌర్ల నాగరాజు, తిరుపతమ్మ, దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవ సంఘం పెద్దలు, శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులు చిన్ని తిరుపతయ్య, కార్యదర్శి నల్లగౌర్ల కోటేశ్వరరావు, కోశాధికారి తోట సుబ్బారావు, కమిటీ సభ్యులు దేవ రాలా సాంబయ్య, కుర్ర శ్రీనివాసరావు, బుర్రి శంకర్రావు, నల్లగౌర్ల సత్యనారాయణ, నల్లగౌర్ల శివరామకృష్ణ, కుర్ర గోపికృష్ణ కుర్ర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భక్త బృందం. కోదండ రామాలయం తదితర ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని భక్తులు చూసి తరించారు. ఆలయాల్లో భక్తులకు పానకం, వడపప్పును పంచిపెట్టి కార్యక్రమాలను నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉండవల్లి కరకట్ట మీద మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి కూత వేటు దూరంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తుళ్లూరు నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారుని ఉండవల్లి వైపు నుంచి అమరావతి వైపు వెళ్ళుతున్న ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో వరంగల్‌కు చెందిన రాకేష్ అనే యువకుడు మృతి చెందారు. విజయనగరంకు చెందిన గణేష్ అనే యువకుడికి గాయాలయ్యాయి. చంద్రబాబు నివాసం దగ్గర బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు 108లో ఇరువురిని హాస్పిటల్‌కి తరలించారు. ఈ ప్రమాదంలో కారు టైరు విరిగి పోవటమే కాక కరకట్టపై నుంచి ద్విచక్ర వాహనం ఎగిరి పొలాల్లో పడింది. ఇరువురు యువకులు మంతేన సత్యనారాయణ రాజు ఆశ్రమంలో విధులు నిర్వహిస్తారని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదానికి అతివేగమే కారణమని పోలీసులు భావిస్తున్నారు.

ప్రజలందరికీ శ్రీరాముని ఆశీస్సులు ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : శ్రీరామ నవమి వేడుకలు తూర్పు నియోజక వర్గంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహ మ్మద్ ముస్తఫా చౌత్రా సెంట ర్‌లోని రామాలయంలో... పాతగుంటూరు తమ్మా రంగారెడ్డి నగర్‌లోని నవమి పందిరిలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణార్థం శ్రీ సీతారామ కళ్యాణోత్సవాలు నిర్వహిస్తున్నారని, ప్రజలందరికీ శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రామాలయం చైర్మన్ గోవిందు రాజేష్, కార్పొరేటర్లు సంకూరి శ్రీనివాసరావు, షేక్.మొహమూద్, వైసీపీ నాయకులు కేసరి సుబ్బారెడ్డి, ఆదినారాయణ రెడ్డి, కీసరి సుబ్బులు, సైకం లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి తితరులు పాల్గొన్నారు.

అంజుమన్ భూమిని కాజేయాలని చూస్తే సహించం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అభివృద్ధి పేరిట వందల కోట్ల విలువ గల అంజుమన్ భూమిని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా కాజేయాలని చూస్తే సహించేది లేదని బీజేపీ జోనల్ ఇన్‌ఛార్జ్ షేక్ నాగుల్ మీరా హెచ్చరించారు. తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నాగుల్ మీరా మాట్లాడారు. అంజుమన్ ఏమైనా మీ కుటుంబ ప్రాపర్టీన అని ముస్తఫాను ప్రశ్నించారు, ఎదో కుటుంబ ప్రాపర్టీలాగా ఇలా ఇచ్చేస్తాను..అలా ఇచ్చేస్తానని వీర ప్రగల్భాలు ఎలా పలుకుతావు అని ప్రశ్నించారు. 9 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న ముస్తఫాకు ఇప్పటికీ వక్ఫ్ చట్టం పట్ల అవగాహన లేకపోవడం శోచనీయమని ఎద్దేవా చేశారు. మాయాబజార్ వ్యాపారస్తులకు ఇచ్చిన హామీ నెరవేరకముందే ఇస్లామిక్ మ్యూజియం... కల్చరల్ సెంటర్ అనే కొత్త నాటకం ఎమ్మెల్యే ముస్తఫా మొదలు పెట్టారన్నారు. ఎమ్మెల్యే కేవలం మాటలకే పరిమితమని, చేతల్లో లేదన్నారు.

స్వచ్ఛ మాషల్ మార్చ్

విశాలాంధ్ర-మంగళగిరి : నగరపాలక సంస్థ పరిధిలోని మంగళగిరి గౌతమ బుద్ధా రోడ్డులో గురువారం నగరపాలక సంస్థ అధికారులు, ఆర్పీలు, ఎస్‌హెచ్‌జీ గ్రూప్ సభ్యులు స్వచ్ఛ మాషల్ మార్చ్ నిర్వహించారు. ప్లాస్టిక్ నిషేధం, పరిసరాల పరిశుభ్రత, తడి, పొడి గృహ ప్రమాదకర వ్యర్థాలుగా వేరు చేయడం హోమ్ కంపోస్టింగ్ తదితర అంశాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట మానవహారం చేపట్టి, స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా కమిషనర్ యు.శారద దేవి కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, శానిటేషన్ సెక్రెటరీలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

విజయకిలాద్రిపై సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-తాడేపల్లి : త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళ శాసనములతో గురువారం విజయ కీలాద్రి దివ్యక్షేత్రం లో శ్రీరామ నవమి సందర్భంగా సీతారామచంద్రుల కళ్యాణ మహో త్సవం ఎంతో వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి సీతారామ చంద్రుల కళ్యాణంలో పాల్గొని స్వామి అనుగ్రహాన్ని పొందారు.

నగరంలో శోభాయమానంగా శ్రీరాముని శోభాయాత్ర

భారీగా తరలివచ్చిన ప్రజలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: శ్రీరామ నవమిని పురస్కరించుకొని గుంటూరు మహానగరంలో గురువారం నిర్వహించిన శ్రీ రాముని శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుంచి ద్విచక్ర వాహనాల శోభాయాత్రను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్, గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.యస్.బి.జి పార్థసారధి, నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, వివిధ రాజకీయ పార్టీ నేతలు ప్రారంభించారు. ఈ శోభయాత్ర లక్ష్మీపురం, శంకర్ విలాస్ ఫ్లైఓవర్ మీదగా నాజ్ సెంటర్, ఓల్డ్ క్లబ్ రోడ్, శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం, చుట్టుగుంట, మిర్చియార్డ్ చేరుకొని అనంతరం మల్లారెడ్డి నగర్‌లోని అయ్యప్ప స్వామి దేవస్థానం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి ఉత్సవ కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడారు. గత ఆరు సంవత్సరాలుగా శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాముడి శోభాయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని దేవాదాయ ధార్మిక సంఘాలు అనేక కార్యక్రమాలు చేపట్టారని, గుంటూరులో ఎన్నడూ చూడని విధంగా దాదాపు 15వేల బైకులతో 20 నుంచి 25 వేల మంది హిందూ సోదరులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. ఈ శోభాయాత్రలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు మద్దాలి గిరిధర్, బీజేపీ సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, టీడీపీ నాయకులు మనవ మోహన్ కృష్ణ, డాక్టర్ శేషయ్య, శ్రీరామ శోభయాత్ర కమిటీ సభ్యులు చల్ల బ్రహ్మారెడ్డి, అడపా ఫణీంద్ర, తీయ్యా వేణుగోపాల్, లోకేష్ గుప్తా, రాజేష్, మీడియా కోఆర్డినేటర్ పవన్ నాయుడు, లక్ష్మి, యశ్వంత్, ప్రవీణ్, ఇమ్మడి శ్రీను, భీమా మధు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

నేడు రాత్రి 11 గంటల వరకు జీఎంసీ క్యాష్ కౌంటర్లు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆస్తి పన్నుపై వడ్డీ రాయితీకి 31 వరకే గడువు ఉందని, ఏప్రిల్ 1 నుండి వడ్డీతో కలిపి పన్ను చెల్లించాలని, శుక్రవారం నగరపాలక సంస్థ క్యాష్ కౌంటర్లు రాత్రి 11 గంటల వరకు పని చేస్తాయని నగర కమిషనర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. నగర ప్రజలు ఈ నెలాఖరులోపు తమ ఆస్తి, ఖాళీ స్థల పన్నులు పూర్తిగా చెల్లించి వడ్డీ రాయితీ పొందాలని తెలిపారు. పన్ను చెల్లింపుదార్లకు వీలుగా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంల్లోని క్యాష్ కౌంటర్లతో పాటుగా, భారత్ పేటలోని 140, పెద్ద పలకలూరు రోడ్ లోని 106, వసంతరాయపురం మెయిన్ రోడ్ లోని 148 వార్డ్ సచివాలయాల్లో కూడా క్యాష్ కౌంటర్లు ఉదయం 8 నుండి సాయంత్రం 8 గంటల వరకు పనిచేస్తాయన్నారు.

కోవెలమూడి ముందస్తు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) ముందస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మానం పద్మశ్రీ, కసుకుర్తి హనుమంతరావు, చింతకాయల రామారావు, కొల్లి అనిల్, మానం శ్రీను, ఉప్పతల్లా సాంబశివరావు, తెల్లగోర్ల అప్పారావు, రాళ్లబండి రామరాజు, పెద్ది విక్రమ్, కొత్తూరి వెంకట్, వజ్జ రామకృష్ణ, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీర్లపాలెంలో రాములోరి కళ్యాణం

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామంలో గురువారం శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకొని పలు శ్రీరామ మందిరాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. భక్తులు పాల్గొని వడపప్పు, పానకం ప్రసాదాలు స్వీకరించి శ్రీరామనవమిని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వీర్లపాలెం, పెదకొండూరు, పెదపాలెం, రేవేంద్రపాడు, దుగ్గిరాల, పేరుకులపూడి, పెనుమూలి తదితర గ్రామాల్లోని శ్రీరామ మందిరాల్లో నవమి వేడుకలు వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు, భక్తుల విశేషంగా పాల్గొని, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కొన్నిచోట్ల అన్నసంతర్పణ చేశారు.

సీతారాముల జీవితం ప్రపంచానికి ఆదర్శం

విశాలాంధ్ర-గుంటూరు : శ్రీ సీతారాముల జీవితం ప్రపంచానికి ఆదర్శం అని తెలుగు దేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా నగరంలోని పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ సీతారాముల వారి కళ్యాణోత్సవాలలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమన్నారు. శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శం, స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఇచ్చిన మాట కోసం కష్టాలు ఎదురైనా వెరవక విలువలను ఆచరించి, ధర్మాన్ని కాపాడిన మహనీయుడని తెలిపారు. లోకకల్యాణం కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఆదర్శదంపతులు సీతారాములని, వారి జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం అన్నారు. శ్రీరామచంద్ర ప్రభు తండ్రి మాట జవదాటని తనయుడిగా, అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీకగా, లోక కళ్యాణం కోసం జన్మించి, శ్రీ సీతమ్మ వారిని కళ్యాణమాడి, రావణాసురుడిని సంహరించి సర్వలోక రక్షకుడిగా మన అందరి చేత పూజలు అందుకుంటున్నారన్నారు. తాడివాక సుబ్బారావు, పరుచూరి రాము, రవి, నవీన్ కృష్ణ, రమేష్, రామకృష్ణ, నారాయణ, దలై బాబు, సాంబశివరావు, ప్రభాకర్, రామకృష్ణ, వేదాంత శ్రీనివాసరావు, గద్దిపాటి రాంబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో భారీగా గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-తెనాలి : టూటౌన్ పోలీసులు పెద్ద మొత్తంలో గంజాయిని పట్టుకున్నారు. తెనాలి టౌన్ ఐతానగర్, ప్యాడిసన్ పేటలోని కమ్యూనిటీ హాలు వద్ద గంజాయిని అమ్ముతున్నట్లు తెనాలి 2 టౌన్ పోలీస్ వారికి వచ్చిన సమాచారం మేరకు ఈ నెల 29వ తేదిన 1 గంటల సమయంలో తెనాలి 2 టౌన్ ఎస్ఐ శివరామయ్య, వారి సిబ్బందితో పాటు, మధ్యవర్తులు, తెనాలి మండలం తహశీల్దార్‌తో పాటు తెనాలి టౌన్ ఐతానగర్, ప్యాడిసన్ పేటలోని కమ్యూనిటీ హాలు వద్దకు వెళ్లగా అక్కడ ఆరుగురు వ్యక్తులు గంజాయిని చిన్న చిన్న పొట్లాలుగా తయారు చెస్తూ కనిపించారు. అంతట వారిని అదుపులోనికి తీసుకొని విచారించగా వారిలో ఐలా శ్రీనివాస్ అలియాస్ సాయి అనే అతను గతంలో గంజాయి, హత్యాయత్నం, దొంగతనం కేసులలో ముద్దాయిగా ఉండి ప్రస్తుతం నర్సీపట్నం నుంచి విష్ణు అనే వ్యక్తి దగ్గర ఎక్కువ మొత్తంలో గంజాయిని తీసుకొని వచ్చి చిన్న చిన్న పొట్లాలుగా చేసి గంజాయి తాగే వారికీ అమ్ముతున్నాడని చెప్పారు. గంజాయిని కేజీ రూ.5 వేలకు కొని దానిని 10 గ్రాములు, 20 గ్రాములుగా ప్యాకింగ్ చేసి 10 గ్రాముల గంజాయి ప్యాకెట్‌ను రూ.200లకు అమ్ముదామని తన స్నేహితులు అయిన ఈ ఐదుగురు ద్వారా ఈ వ్యాపారం చేస్తూ వీరందరికీ సంపాదించిన సొమ్ములో వాటా ఇస్తున్నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. వారి నుంచి సుమారు 15 కేజీల గంజాయి స్వాధీనపరచుకున్నారన్నారు. సదరు గంజాయిని మధ్యవర్తుల సమక్షంలో కేసు దర్యాప్తు నిమిత్తం సీజ్ చేసి, వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

శోభాయాత్రకు స్వాగతం పలికిన వీర్రాజు

విశాలాంధ్ర-గుంటూరు : శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరుగు చున్న శ్రీరామనవమి శోభాయాత్ర భారీ బైక్ ర్యాలీకి శంకర్ విలాస్ సెంటర్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రా జు, బీజేపీ, హిందూ చైతన్య వేదిక శ్రేణులు గురువారం స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ ఏపీలో హిందూ చైతన్య భావన వ్యక్తం అవుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా సమాజాన్ని కలిపే విధంగా శోభాయాత్ర జరుగుతుందన్నారు. రాష్ట్రంలో హిందు సంప్రదాయాలను పాటిస్తూ చైతన్యవంతంగా సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాటిబండ్ల రామకృష్ణ, జూపుడి రంగరాజు, చందు సాంబశివరావు, తోట రామకృష్ణ, పాలపాటి రవికుమార్, డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, అప్పిశెట్టి రంగా, ఈమని మాధవరెడ్డి, వనమా నరేంద్ర, యామిని శర్మ, వెలగలేటి గంగాధర్, తోట శ్రీనివాసరావు, ప్రదీప్ జైన్, భజరంగ్ రామకృష్ణ, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అమరావతి : మండల కేంద్రమైన అమరావతిలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరాముని కళ్యాణ మహోత్సవం సందర్భంగా పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకర రావు స్వామివార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాలు, తలంబ్రాలు ఆలయ వేద పండితులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణం అనంతరం స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అమరావతి ఉపసర్పంచ్ నిమ్మ విజయసాగర్ బాబు, పాలక సభ్యులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శ్రీరామ నవమి సందర్భంగా రామాలయ దేవాలయాలలో ప్రధాన కూడలిలో చలువ పందిళ్లలో స్వామివార్లకు కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం పానకం, వడపప్పులు ప్రజలకు అందించారు.

భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి

విశాలాంధ్ర-దుర్గి : మండలంలోని తెలుగు ప్రజలందరూ గురువారం శ్రీరామనవమి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రామాలయాల వద్ద ప్రత్యేకంగా మండపాలు ఏర్పాటు చేసి నవమి వేడుకలను చేపట్టారు. దీనిలో భాగంగా మండల కేంద్రమైన దుర్గి బ్రహ్మణ వీధిలో ఉన్న రామాలయానికి భక్తులు కుటుంబ సమేతంగా చేరుకుని స్వామివార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వడ్డమాను నరసింహచార్యులు భక్తులకు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన నవమి వేడుకల్లో భక్తులు విరివిగా పాల్గొన్నారు. ప్రత్యేకంగా మండపం ఏర్పాటు చేసి సీతారాముల ఉత్సవ విగ్రహాలను నెలకొల్పారు. కళ్యాణం పురోహితులు ఆదిత్యశర్మ సీతారాముల వారికి ప్రత్యేక పూజలు చేసి ఎదురు కోల, వేదమంత్రాల మధ్య కళ్యాణం, ముత్యాల తలంబ్రాల కార్యక్రమాన్ని పీటల మీద కూర్చున్న పుణ్య దంపతులు, భక్తులు కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా భక్తులకు వడపప్పు, పానకం పంపిణీ చేశారు.

నవమి సందర్భంగా ఎమ్మెల్యే పూజలు

విశాలాంధ్ర-అమరావతి : ఏఐటీయూసీ అనుబంధ సంస్థ అమరావతి ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం అమరావతిలోని సత్తెనపల్లి క్రాస్ రోడ్డు వద్ద శ్రీరామనవమి సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు నంబూరు శంకరరావు, యూనియన్ గౌరవాధ్యక్షులు బైరాపట్నం రామకృష్ణ, యూనియన్ అధ్యక్షులు రవి కోటి కోటిలింగం, కార్యదర్శి బంక వెంకట్రావు, తాడిబోయిన కోటయ్య, పి.శ్రీనివాసరావు, శంకర్రావు, గంగా శంకర్, కిషోర్, యూనియన్ నాయకులు పరమేశ్వరరావు, కుంభ సూరిబాబు, రత్నబాబు, కె.దావీదు తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు పానకం, తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆల లక్ష్మీనారాయణ, గాలం సాంబశివరావు, రోసి బాబు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో నవమి వేడుకలు

విశాలాంధ్ర - నకరికల్లు : మండల కేంద్రమైన నకరికల్లుతో పాటు పరిసర గ్రామాల్లో శ్రీరామనవమి పర్వదినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ప్రజలు తలంటుస్నానాలు ఆచరించి ఆలయాలకు తరలివెళ్లారు. శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన పందిళ్ళలో శ్రీ సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పందిళ్ళలో పూజారులు స్వామివారికి, అమ్మవారికి కళ్యాణం నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు అర్చకులు వడపప్పు, పానకం ప్రసాదాలను పంపిణీ చేశారు. అలాగే సీతారాముల కళ్యాణం గురించి భక్తులకు వివరించారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ సెలెబ్రేషన్స్

విశాలాంధ్ర-పెదకూరపాడు : గ్రామంలో కనివినీ ఎరుగని విధంగా సెయింట్ ఆన్స్ మీడియం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ సెలెబ్రేషన్స్ నిర్వహించారు. ముఖ్య అతిధులుగా పాల్గొన్న విచారణ గురువులు ఫాథర్ పుట్టి సుందర్ రాజు మాట్లాడుతూ ఈ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ అవార్డ్స్ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరుతేవాలని ఆయన కోరారు. ముస్లిమ్ మత గురువు ఖాసీం మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని, ఆ క్రమశిక్షణకు తల్లిదండ్రుల తోడ్పాటు అవసరమని అన్నారు. సిస్టర్ వేళంగిణి జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ, నాణ్యమైన విద్యతో పాటు, క్రమశిక్షణ, నైతిక విలువలను నేర్చుకుంటున్న మంచి పాఠశాల అని, తల్లిదండ్రులు కూడా ఆనందముగా విద్యార్థుల సంతోషములో పాలు పంచుకున్నారని అన్నారు. కరస్పాండెంట్ సిస్టర్ విజయ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ఆఫీస్ సబార్డినేట్‌గా మస్తాన్

విశాలాంధ్ర - నకరికల్లు : జిల్లా కోర్టు ఆఫీస్ సబార్డినేట్‌గా నకరికల్లుకు చెందిన వాలంటీర్ షేక్ మస్తాన్‌వలి ఎంపికయ్యాడు. వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న మస్తాన్‌వలి సమయాన్ని సద్వినియోగం చేసుకొని పట్టుదలతో చదివాడు. 2022 డిసెంబర్‌లో నిర్వహించిన జిల్లా కోర్టు ఉద్యోగాల రాత పరీక్షలకు హాజరయ్యాడు. బుధవారం విడుదలైన ఫలితాల్లో జిల్లా కోర్టు ఆఫీసర్ సబార్డినేట్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా తోటి వాలంటీర్లు, గ్రామస్తులు అతన్ని అభినందించారు.

పిచ్చి కుక్క స్వైరవిహారం.. చిన్నారికి గాయాలు

విశాలాంధ్ర-శావల్యాపురం: పిచ్చి కుక్క కరిచి 16 నెలల చిన్నారికి గాయాలైన ఘటన మండలంలోని కారుమంచి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందన అమృతపూడి కృపాభిషేక్ తల్లి అరుగుపైన కుర్చొపెట్టి ఇంటిలోకి వెళ్ళింది, ఇంతలో ఎటువైపు నుంచి వచ్చిందో పిచ్చి కుక్క బాలుడిని తీవ్రంగా గాయపరిచింది. ఇది గమనించిన స్థానికులు వెంట పడగా పారిపోతు ఒక మహిళను, రెండు గేదలను కరిచిందని తెలిపారు. ఈమధ్య కాలంలో పంచాయతీ వారు కుక్కలను పట్టించినప్పటికి ఇటువంటి సంఘటనలు జరగటం దారుణమని గ్రామస్తులు తెలిపారు.

రహదారుల భద్రతకు సమగ్ర చర్యలు చేపట్టాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: పల్నాడు జిల్లాలో రహదారుల భద్రతకు సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశాలు జారీచేశారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాలులో రహదారి భద్రతపై చైర్మన్ హెూదాలో జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023 ఏప్రిల్ 1 నుండి 15 సంవత్సరాల కాలపరిమితి ముగిసిన ప్రభుత్వ వాహనాలు, ప్రభుత్వ రంగ సంస్థల వాహనాల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తున్నామని, ఆ వాహనాలు రహదారులపై తిరగడానికి వీలులేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మోటారు వాహనాల చట్టం రూలు నంబరు 52ఏని అమల్లోకి తెచ్చిందన్నారు. ఆ రూలు ప్రకారం కేంద్ర ప్రభుత్వం వాహనాలు, రాష్ట్ర ప్రభుత్వ వాహనాలు, మున్సిపల్ కార్పొరేషన్ వాహనాలు, ఆర్టీసీ వాహనాలు, పంచాయతీలకు సంబంధించిన వాహనాలలో 15 సంవత్సరాల కాల పరిమితి ముగుస్తుందో ఆ వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు అవుతుందని ఆయన తెలియజేశారు. ప్రమాదాల నివేదిక ఆధారంగా తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు, ప్రమాదల నివారణకు పలు కలెక్టర్ సూచనలు చేశారు. గుర్తించిన బ్లాక్ స్పాట్లలో సంబంధిత విభాగ అధికారులు ప్రమాదాల నివారణకు తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలైన పోలీసు, రవాణా, రహదారులు భవనాల శాఖ, జాతీయ రహదారులు, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. చాలా ప్రదేశాలలో రహదారుల పక్కన సరైన సూచిక గుర్తులు, బోర్డులు లేకపోవడం వలన ప్రమా దాలు ఎక్కువగా జరుగుతున్నాయని సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి. కె.పరంధమరెడ్డి తెలియజేశారు. ప్రమాదాల నివారణకు సరి అయిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, రహదారులు, భవనాల శాఖ ఇ.ఇ రాజ నాయక్, సంబంధిత శాఖల అధికారులు, ఎన్జీవోలు దుర్గ, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పేరుకున్న చెత్తను తొలగించాలి

విశాలాంధ్ర-దుర్గి : ఆర్‌సీఎం చర్చి వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఉన్న చెత్త, డ్రైనేజిలో నిలిచిన మురుగు నీరు తొలగించాలని విద్యుత్ వినియోగదారులు పంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. రాత్రి సమయాల్లో గాలులు వీచినప్పుడు ట్రాన్స్‌ఫార్మర్ చిన్న చిన్న మరమ్మతులకు గురౌవడంతో దాని పరిధిలోని వినియోగదారులకు విద్యుత్ నిలిచిపోతుంది. ఇదే అదునుగా భావించిన దోమలు స్వైరవిహారం చేస్తూ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఎప్పుడు కరెంటు వస్తుందా అని ఆ ప్రాంత ప్రజలు ఎదురు చూస్తూ విద్యుత్ సబ్‌స్టేషన్, లైన్‌మెన్లకు ఫోన్ చేసి సమాచారం చేరవేస్తారు. స్పందించిన అధికారులు బుధవారం రాత్రి ఆ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు చేరుకున్నారు. కష్టం మీద మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరా కొనసాగించటంతో ప్రజలు దోమల బారిన పడకుండా ఊపిరి పీల్చుకున్నారు. ఆ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్ళి మరమ్మతులు చేయాలంటే ఒక ప్రక్క సీసా పెంకులతో కూడిన చెత్తాచెదారం, మరోప్రక్క మెయిన్ రోడ్డు సైడ్ కాల్వ మురుగునీరు నిలిచి ఉన్నదని, రాత్రి వేళల్లో విద్యుత్ మరమ్మతులు చేయాలంటే కాళ్ళు ఎక్కడపెడితే ఏమి గుచ్చుకుంటుందోనని, ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లాలంటే దిబ్బలను తలపిస్తున్న చెత్తాచెదారం, చినపాటి కుంటను తలపిస్తున్న మురుగునీరు నిలిచి ఉండటంతో విద్యుత్ అధికారులు మరమ్మతులు చేయాలంటే కష్టసాధ్యంగా ఉందని, పంచాయతీ అధికారులు స్పందించాలని లైన్ మెన్ 'విశాలాంధ్ర'కు తెలిపారు. విద్యుత్ సమస్య సంభవించినప్పుడు వెంటనే విద్యుత్ అధికారులకు తెలియజేయడం వలన ప్రమాదాలను జరగకుండా నివారించవచ్చని అన్నారు.

విశ్వసాయి కళాశాల వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని బొల్లా బ్రహ్మనాయుడు కళ్యాణ మండపంలో విశ్వ సాయి జూనియర్ కళాశాల 5వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వినుకొండ బీఈడీ కళాశాల డైరెక్టర్ గాలి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యడవల్లి శ్రీవల్లి పావని, డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ కళాశాల ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వినుకొండకు విశ్వసాయి జూనియర్ కళాశాల వారి ఆధ్వర్యంలో మరో మహిళా జూనియర్ కళాశాల క్యాంపస్‌ను ఈ రాబోవు విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిస్తామని తెలియజేశారు. ఐదు సంవత్సరాలుగా తమ విద్యార్థులు జాతీయస్థాయిలో ఐఐటి మెయిన్స్‌లో, ఎంసెట్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించడమే కాకుండా ఇంటర్మీడియట్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిస్తున్నారని తెలిపారు. మా కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆంధ్ర యూనివర్సిటీ, వివిఐటి ఎస్ఆర్ఎం, భీమవరం విష్ణు ఇంజనీరింగ్ కళాశాల వంటి అత్యుత్తమ కళాశాలలో సీట్లు పొంది విద్యను అభ్యసిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల వారి ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, మున్సిపల్ చైర్మన్ శ్రీమతి షకీలా దస్తగిరి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ నాయకులు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు రవికుమార్, ప్రముఖ ఆంగ్ల అధ్యాకులు బీవీ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు బివి నాగేశ్వరరావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ భాగవతం జనార్దనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

నవమి వేడుకల్లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : మండల కేంద్రమైన పెదకూరపాడులో గురువారం శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సీతారామస్వామి కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం వేద బ్రాహ్మణులచే మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో సీతారామస్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో ప్రతి గ్రామంలో పాడి పరిశ్రమ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆ సీతారామస్వామి కాపాడాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో కోలాటం మాస్టారు మొక్కపాటి బ్రహ్మం ఆధ్వర్యంలో కోలాటం వివిధ సాంస్కృతి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలతోపాటు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, బత్తుల కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకులు ఆహ్వానం, మైనార్టీ నాయకులు భయంకర శుభాని, షేక్ బాజీ, ఆదో షఫీ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు కాషాయ జెండాల పంపిణీ

విశాలాంధ్ర-విజయపురి సౌత్ : శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ సీతారామాలయంలో చత్రపతి శివాజీ సైన్యం ఆధ్వర్యంలో గురువారం 600 మంది భక్తులకు కాషాయ జెండాలను పంపిణీ చేశారు. హిందుత్వాన్ని చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు సభ్యులు పేర్కొన్నారు. ప్రతి హిందువు ఇంటిపై కాషాయం జెండా ఎగురవేయాలని ఆకాంక్షించారు. వరుసగా మూడో సంవత్సరం కాషాయ జెండాలను భక్తులకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం చత్రపతి శివాజీ సైన్యం సభ్యులు కాషాయ జెండాలతో గ్రామ పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ సైన్యం సభ్యులు సంతవరపు లక్ష్మీనారాయణ, సిహెచ్ వెంకటేష్, ప్రవీణ్, మహేష్, సాయి, శ్రవణ్, నాగార్జున, చైతన్య, మణికంఠ, మురళి, గాంగు, శివ తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో నిర్వహించే ఈ సమావేశానికి కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు హాజరు కావాలని కోరారు.

ఘనంగా శ్రీరామనవమి

విశాలాంధ్ర-వినుకొండ: శ్రీ రామనవమి సంబర్భంగా వినుకొండ పట్టణంలో వెంచేసి ఉన్న గుంటి ఆంజనేయస్వామి గుడి వద్ద ఏర్పాటు చేసిన రాముల వారి కళ్యాణం కార్యక్రమంలో శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన కళ్యాణ కార్యమాల్లో పాల్గొన్నారు. పట్టణ, నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

వినుకొండ: సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థానం గుడి ఆవరణలో శ్రీరామనవమి వేడుకలు కనులపండువగా నిర్వహించారు. 15 మంది జంటలు కళ్యాణ మహెూత్సవంలో పీటలపై కూర్చొని కళ్యాణం జరిపించడం చూడముచ్చటగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. వార్డు కౌన్సిలర్ రెడ్డి నగేష్ దంపతులు పీటలపై కూర్చున్నారు. ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు స్వామి సేవకులు అప్పారావు, రామయోగి, మాస్టర్ ప్రసాద్, కోటేశ్వరరావు, నరసయ్య, రవి, కళ్యాణ్, నరేంద్ర, సతీష్ చిన్నారు చేసిన సేవలు అభినందించారు.

రెంటచింతల : మండలంలో శ్రీరామ నవమి వాడవాడలా ఘనంగా నిర్వహించారు. రెంటచింతలలో రామాలయం వీధి, అమ్మవాంగుడి బజారు, యాదు బజారు, ఆంజనేయస్వామి కాలనీతో పాటు మంచికల్లు, మిట్టగుడిపాడు, జెట్టి పాలెం, మల్లవరం, తుమృకోట, పాలువాయిలో ఉత్సవాలు కనుల పండువగా చేశారు. ఉదయాన్నే ఎదురుకోల చేపట్టి భక్తులు కుంకుమ చల్లుకున్నారు. మధ్యాహ్నం సీతారాముల కళ్యాణం చతువ పందిరిలో భక్తుల సమక్షంలో చేపట్టారు. సాయంత్రం వందలాది ద్విచక్రవాహనాలపై శోభాయాత్ర చేశారు. జైశ్రీరామ్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-శావల్యాపురం: గుర్తు తెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన గుంటూరు-కర్నూలు జాతీయ రహదారి మార్గంలోని శావల్యాపురం జడ్పీ పాఠశాల వద్ద గురువారం తెల్లవారుజామున చోటు చేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నకరికల్లు మండలం దేచవరం గ్రామానికి చెందిన యర్రమనేని కోటేశ్వరరావు (39) చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో ప్రకాశం జిల్లా ముళ్లమూరు గ్రామంలోని మేనమామ ఇంట్లో ఉండి చదువుకొని, సాఫ్ట్వేర్ ఉద్యోగం సాధించాడు. డిల్లీలో సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న కోటేశ్వరరావు కోవిడ్ సమయంలో ఆఫీస్లు మూసివేసి వర్క్ఫ్రమ్ హెూమ్ చేయడంతో, ముళ్లమూరులోని మేనమామ ఇంటి నుండే వర్క్ చేస్తున్నాడు. అతని స్వగ్రామమైన దేచవరం తిరునాళ్ళకు వెళ్ళి గురువారం తెల్లవారుజామున తిరిగి ముళ్ళమూరుకు ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా శావల్యాపురం జడ్పీ పాఠశాల వద్దకు రాగానే ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో కోటేశ్వరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించగా వారు వెంటనే వినుకొండలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నర్సరావుపేటలోని ఓ ప్రైవేటు ఆసపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోటేశ్వరరావు మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నదిలో పడి ఇద్దరు విద్యార్థుల మృతి

విశాలాంధ్ర-అమరావతి/పెదకూరపాడు రూరల్: మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామానికి చెందిన కీసర రాజశేఖర్ రెడ్డి (17), కొల్లి మల్లికార్జునరెడ్డి (17) ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం గుంటూరులోని ఓ ప్రైవేట్ కాలేజీలో చదువుతూ పరీక్షలు అయిపోవడంతో బుధవారం స్వగ్రామైన తాళ్లూరు గ్రామం ఇంటికి తీసుకొచ్చినట్లు తండ్రి రామలింగారెడ్డి తెలిపారు. శ్రీరామనవమి పురస్కరించుకొని గురువారం రాజశేఖర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి స్నేహితులతో కలసి తాళ్లూరులో శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ మహెూత్సవం కార్యక్రమంలో ఇద్దరు యువకులు పాల్గొని అందరితో కలిసి మెలసి సేవా కార్యక్రమాలు అందించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం ఇంట్లో చెప్పకుండా స్నానానికి అమరావతి కృష్ణా నది వద్దకు వెళ్ళి ఇద్దరు మృతి చెందినట్లు సమాచారం. అమరావతి పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం కోసం అమరావతి ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనతో తాళ్లూరు గ్రామంలో విషాద చాయిలు అలుముకున్నాయి.

పేటలో ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: చిలకలూరిపేట శ్రీరామ నవమి ఉత్సహాలకు పెట్టింది పేరు. చలవ మందిళ్లు వేసి దశాబ్దాలుగా ఆ పండుగ సాంప్రదాయాన్ని నేటి తరం కొనసాగిస్తుంటారు. పట్టణంలోని అనేక విధుల్లో పండుగకు ముందు నుంచి సందడి మొదలౌతుంది. చిలకలూరిపేటలో శ్రీరామనవమి పండగ రాష్ట్రంలో నిర్వహించే ఉత్సవాల కన్నా చిలకలూరిపేటలో నిర్వ హించే ఉత్సవాలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. రంగు రంగుల విద్యుత్ దీపాల నడుమ, వివిధ అలంకణలతో పట్టణంలోని ప్రధాన కూడళ్లు పండుగ శోభను సంతరించుకుంటాయి. వేద మంత్రోచ్ఛరణల మధ్య సీతారాముల కళ్యాణం నిర్వహించే తీరు భక్తులకు కన్నుల పండువగా ఉంటుంది. పండుగకు ముందే కోలాహలం కనిపిస్తుంది. చలవ పందిళ్లను వేయటానికి, వివిధ అలంకరణలు చేయటానికి ప్రత్యేక పనివారు కష్టప డుతుంటారు. ఏ పందిరి వద్ద ఏ ప్రత్యేక ఉందో అని ప్రజలు ఉత్సాహంగా అన్ని పందిళ్లను కులమతాలకు అతీతంగా సందర్శించేవారు. పిల్లలకు అవసరమైన అన్ని రకాల ఆటబొమ్మలు ఇక్కడే లభిస్తాయి.

మొదలైన ఉత్సవాలు ... కళ్యాణ వైభోగమంటే శ్రీ సీతారాముల కళ్యాణమే. అలాంటి కళ్యాణ వైభవాన్ని చూసేందుకు శ్రీ సీతారాముల కళ్యాణం చూతము రారండి అంటూ భక్తులు బారులు తీరారు. గురువారం శ్రీరామ నవమి సందర్భంగా రామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. రామాలయాలతో పాటూ ఆంజనేయ స్వామి దేవస్థానాలు కూడా విద్యుత్ దీపాల శోభను సంతరించుకున్నాయి. పట్టణంలోని చలివేంద్రంబజార్, గ్రంధాలయం బజారు, మార్కెట్ సెంటర్, పొట్టి శ్రీరాములు వీధి, తవ్వాబాపనయ్య వీధి, రెడ్ల బజార్, మద్దిమల్లయ్య వీధి, మార్కాండేయనగర్ తదితర చోట్ల తాటాకు చలువ పందిళ్ల వేసి, మామిడి తోరణాలు అలంకరించి ముత్యాల తలంబ్రాలు, మంగళవాయి ద్యాలు, వేదపండితుల మంత్రాఛ్ఛారణ నడుమ శ్రీ సీతారాములకు కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు. కళ్యాణ మహెూత్సవాన్ని తిలకించటానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కళ్యాణంతో పాటు పలు జంటలు వివాహ వేదికపై ఆశీనులై ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులకు వడపప్పు, పానకం తీర్థప్రసాదాలుగా అందజేశారు. విద్యుత్ దీపాలతో పందిళ్లను శోభాయమానంగా అలంకరించారు. నవమి వేడుకలు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు.

శ్రీరాముడు ఆదర్శనీయుడు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరా వుపేట: ప్రతి ఒక్కరూ శ్రీరాముని ఆదర్శంగా తీసుకుని జీవించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీని వాసరెడ్డి అన్నారు. శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా గురువారం నరసరావుపేట పట్టణంలో నిర్వహించిన శోభాయాత్ర బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే గోపిరెడ్డి పాల్గొన్నారు. ర్యాలీలో సీతారాముల విగ్రహాలను సుదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముని పాలన ఆదర్శనీయమని అన్నారు. సత్తెనపల్లి రోడ్డు నుండి ప్రారంభమైన ఈ శోభాయాత్ర పట్టణంలోని అన్ని ముఖ్య కూడలుల మీదుగా కొనసాగింది. ఈ శోభాయాత్రలో వెయ్యి మందికి పైగా బైకులతో శ్రీరామనవమి జెండాలు, కండువాలు ధరించి జై శ్రీరామ అంటూ నినాదాలు చేస్తూ పాల్గొన్నారు. ఈ శోభాయాత్రలో పుడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, సింధు విద్యాసంస్థల డైరెక్టర్ రామకృష్ణ, శ్రీరామ ఉత్సవ సమితి సభ్యులు కొత్త సాయి, పులికొండ జయ, ఈ ఎం స్వామి, రఘురాం, అంగర శివ, కొత్త రామకృష్ణ, కొత్తూరు నరసింహారావు, రాజేశ్వరి, సుబ్బారావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొత్తూరు కిషోర్ బాబులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

విశాలాంధ్ర-నరసరా వుపేట: యేసు క్రీస్తు మార్గం సకల మానవా ళికి అనుసరణీయమని నరసరావుపేట నియో జకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. రావిపాడు గ్రామం నుంచి కనపర్తి బాల యేసు గుడి దాకా క్రైస్తవ సోదరులు శిలువ మార్గం పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరవింద బాబు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ... ప్రేమ, కరుణ, దయ, క్షమాగుణం, త్యాగం, సహనం యేసు క్రీస్తు బోధనలు వీటిని ప్రజలంతా పాటిస్తే సమాజంలో అశాంతి, అల్లర్లకు తావుండదన్నారు. నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించు అన్న క్రీస్తు మాటను ప్రజలంతా పాటించాలన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా ప్రతి ఏటా క్రైస్తవ సోదరులు భక్తి, శ్రద్ధలతో ఉపవాస ప్రార్థనలు నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. క్రీస్తు ప్రేమ, ఆశీర్వాదాలు ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

నేడు అచ్చంపేటలో ఆసరా చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : ఈ నెల 31వ తేదీన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు నంబూరు శంకరరావు అక్కా చెల్లెలమ్మల మూడో విడత వైఎస్సార్ ఆసరా పథకం చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు అచ్చంపేట మండల వైసీపీ కన్వీనర్ చిలకా చంద్రయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనసున్నట్లు ఆయన తెలిపారు. అచ్చంపేట మండల పరిధిలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని చంద్రయ్య తెలిపారు.

అడవి పేరంటాలమ్మ తల్లికి బంగారు, వెండి వస్తువుల సమర్పణ

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని శానంపూడి శివారు బొందిలిపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అడవి పేరంటాలమ్మ దేవాలయంలో అమ్మవారి అలంకరణ నిమిత్తం పలువురు దాతలు బంగారు, వెండి వస్తువులను బహుకరించారని ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ సోమేపల్లి వీరాంజనేయులు గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ బొందిలిపాలెం గ్రామానికి చెందిన చింతా వెంకటేశ్వర్లు, మల్లేశ్వరి దంపతులు రూ.56వేలు విలువైన బంగారు నల్లపూసల దండ, దూళిపాళ్ళ రామాంజనేయులు, లక్ష్మీప్రసన్న దంపతులు రూ.33వేలు విలువైన వెండి పాదాలు, చల్లగుండ్ల రమేష్ బాబు, కల్పన దంపతులు రూ.10వేలు విలువైన వెండి పన్నీరు గిన్నె, ముంద్రు రవణమ్మ రూ.5వేలు విలువైన వెండి పట్టీలను అంజేశారని తెలిపారు. ఆలయ అభివృద్ధికి స్వచ్ఛందంగా తమవంతు సహకారం అందిస్తున్న దాతలకు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఆసరా చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-దుర్గి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం 12గంటలకు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని వైఎస్సార్ ఆసరా చెక్కలను స్వయంసహాయక సంఘాల సభ్యులకు పంపిణీ చేయనున్నారని వైసీపీ కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు కేఎల్ బిజినెస్ స్కూల్ ఫెస్ట్

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ విశ్వవిద్యాలయంలోని బిజినెస్ స్కూల్ ఎంబీఏ విభాగం వారు జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ ఉత్సవాన్ని ట్రాక్స్తా అనే అంశంతో నిర్వహించనున్నట్లు ఎంబీఏ విభాగ అధిపతి డాక్టర్ కె.హేమదివ్య బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా టెక్ మహీంద్రా దక్షిణ భారతదేశ అధిపతి శ్రీనివాసరెడ్డి, గౌరవ అతిథిగా ఎంటర్ ప్రెన్యూర్ విజయరాఘవలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఎల్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వీసీ డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు పాల్గొన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జీ వారి కోర్టులో
ఐ.ఎ.237/2019 ఇన్ అప్పీల్ నెం : /2019
మేడికొండ ఎరుకలయ్య - పిటీషనర్/ అప్పిలెంటు
వర్సెస్
మేడికొండ సీతయ్య వగైరా
- రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
ఆర్8 : టు,
మేడికొండ శ్రీనివాసరావు తండ్రి చిన్న కిష్టయ్య, 39సం॥లు హిందు C/o. దద్దనాల బుల్లెయ్య హౌస్ నెం : 4-262, 1వఫ్లోర్, కమ్మల బజారు వినుకొండ టౌన్, గుంటూరు (జిల్లా)
పై నెంబరు గల పిటీషన్‌ను పిటీషనర్/అప్పిలెంట్ తాను అప్పీలు దాఖలు చేయుటలో కలిగిన ఆలస్యమును మన్నించమని కోరుచూ పై కోర్టు నందు U/s 5 of L.M Act క్రింద పిటీషన్ దాఖలు చేసి నీకు అనేకమార్లు కోర్టు ద్వారా అనేక నోటీసులు పంపినప్పటికి నీవు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున పేపరు ద్వారా నోటీసు జారీ చేసి యున్నారు. కావున పైకోర్టు వారి ఎదుట **తేది 20-4-2023**న ఉదయం 10.30ని॥లకు నీవు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేని ఎడల నీ పరోక్షమందు కేసు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా తేది :20-04-2023
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
మార్కాపురం 29-3-23
కె.శ్రీనివాస్, శ్రీమతి కరణం విజయలక్ష్మీ, అడ్వకేట్స్, మార్కాపురం

సొంతింటి కల నెరవేర్చిన ఘనత జగన్‌దే

విశాలాంధ్ర - భట్టిప్రోలు : పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కు తుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. గురువారం భట్టిప్రోలు లేఅవుట్‌లో 35 మంది ముస్లీం లబ్ధిదారుల గృహ నిర్మాణాలకు ముందుకు రాగా మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ సలీం ఆధ్వర్యంలో మంత్రి నాగార్జున శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యపడుతుందన్నారు. ప్రత్యేక ప్రార్ధనల అనంతరం ముస్లీం మత పెద్దలు మంత్రి నాగార్జునను సత్కరించారు. రంజాన్ మాసం ప్రారంభమైన దృష్ట్యా ముస్లీం సోదరులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలో పూర్తిస్థాయిలో మౌళిక వసతులు కల్పించాలని లబ్ధిదారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. యుద్ధ ప్రాతిపదికన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారా రవికిరణ్మయి, జడ్‌పిటిసి సభ్యురాలు తిరువీదుల ఉదయ భాస్కరి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కె. పిచ్చయ్యశాస్త్రి, ఉప సర్పంచ్ బూర్లె రాం ప్రసాద్, వైసిపి నాయకులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా నవమి వేడుకలు

విశాలాంధ్ర-అద్దంకి : శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని గురువారం మండలంలో పలు గ్రామాలలో భక్తులు నవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సింగరకొండ శ్రీకోదండరామస్వామి దేవాలయంలో, ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన పందిళ్ళలో సీతారాముల కళ్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు తిలకించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అద్దంకి పట్టణంలోని కాకానిపాలెంలో ఉన్న రామాలయంలో భక్తులు సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాలలో భక్తులతో రామాలయాలు కిటకిటలాడాయి.

బ్రహ్మశ్రీ చలమయ్య సిద్దాంతికి సత్కారం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండలంలోని ఐలవరం గ్రామంలో తాడిపర్తి వారి చలువ పందిరిలో సీతారామ కళ్యాణ ఉత్సవాలు 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయి. గత 40 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి ఏటా సీతారామ కళ్యాణం రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిపిస్తున్నందుకు గాను బ్రహ్మశ్రీ వంగర చలమయ్య సిద్ధాంతి దంపతులను కమిటీ తరపున రేపల్లె పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు ఆకురాతి వెంకట సుబ్బారావు దంపతులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కూరపాటి రఘురామయ్య, జొన్నాదుల వెంకటేశ్వరరావు కమిటి సభ్యులు ఉత్సవాలను పర్యవేక్షణ గావిస్తున్నారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-కర్ల పాలెం : కర్లపాలెం పంచాయితీ ఎంవీ రాజుపాలెం రామాలయంలో సీతారాముల కళ్యాణ వేడు కలు గురువారం ఘనంగా జరిగాయి. కల్యాణోత్సవంలో కావూరి శ్రీనివాస రెడ్డి దంపతులు, రాజోలు ఏడుకొండల రెడ్డి దంపతులు స్వామివారి విగ్రహాలకు తలంబ్రాలు పోశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు దొంతిబోయిన సీతారామి రెడ్డి, ఆట్ల హరిబాబు రెడ్డి, పిట్టు చంద్రశేఖర్ రెడ్డి, పెదరాయుడు, ఆట్ల శ్రీనివాస రెడ్డి, దొంతిబోయిన జయభరత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అభిప్రాయ ప్రకటనకు వీలులేని స్వాతంత్ర్యం నిరర్థకం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అభిప్రాయ ప్రకటనకు వీలులేని స్వాతంత్ర్యం నిరర్థకమని ప్రముఖ న్యాయవాది, వినియోగదారుల నేత ఎంవీఎస్ ప్రసాదరావు అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'బహిరంగ చర్చలు-నిరంతర రాజకీయ కర్తవ్యం'అనే అంశంపై చర్చ జరిగింది. ఈ చర్చలో మేధావులు, విద్యావంతులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాదరావు మాట్లాడుతూ పౌరుల సమావేశ స్వేచ్ఛకు, చర్చలకు అవకాశం కల్పించని వ్యవస్థల వల్ల దేశ సామాజిక వ్యవస్థకు, ప్రజాస్వామ్యానికి పెద్ద ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. భారత రాజ్యాంగం ప్రకారం పౌరులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అక్షరసత్యంగా అమలు జరపకుండా పాలక పక్షాలు అడ్డుకుంటున్నాయని ధ్వజమెత్తారు. విద్యావేత్త ఎస్.రవిబాబు మాట్లాడుతూ సుప్రీంకోర్టు హెచ్చరికను సైతం లెక్క చేయకుండా ఇవ్వాళ సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్లను తమ రాజకీయాలకు, ప్రతిపక్షాలను నియంత్రించేందుకు కేంద్రం ఉపయోగించడం అభ్యంతరకరమని ఆవేదన వ్యక్తంచేశారు. విశ్లేషకులు ఆర్వీ సింగరయ్య మాట్లాడుతూ రాహుల్ గాంధీకి వేసిన అనర్హత వేటు ప్రకారం దేశంలో ఉన్న సగం మంది రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులపై వేయాల్సి ఉంటుందన్నారు. ఈ చర్చలో సంస్థ సీనియర్ సభ్యులు మల్లేశ్వరరావు, కొండా శివరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

రోడ్డు కుంగింది..టిప్పర్ లేచింది..

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం అనంతరానిపల్లి సమీపంలో రోడ్డుపై టిప్పర్ పరిస్థితి ఇది. కొమరోలు టు శిగరపల్లి రూట్‌లో అనంతరానిపల్లె సమీ పంలో టిప్పర్ వెళ్తుండగా రోడ్డు కుంగి టిప్పర్ ముందు బాగా మొత్తం గాలిలో నిలబ డింది. సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు మరమ్మతులు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. సింగిల్ రోడ్డు కావడంతో వాహన చోధకులకు ఇబ్బందిగా మారింది.

140 మందికి కంటి ఆపరేషన్లు

విశాలాంధ్ర-కొమరోలు : మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కామురి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 26న జరిగిన కంటి చికిత్స శిబిరంలో చికిత్స పొంది ఆపరేషన్‌కు అర్హులైన 700 మందిలో ఈ నెల 27వ తేదీన సుమారు 150 మందికి పైగా ఆపరేషన్ కోసం తరలలించి ఆపరేషన్ అనంతరం బుధవారం రాత్రి రెండు బస్సుల ద్వారా వారిని గిద్దలూరుకు సురక్షితంగా చేర్చారు. తిరిగి గురువారం దాదాపు 140 మందిని ఆ రెండు వాహనాలలోనే గుంటూరు శంకర్ ఆసుపత్రికి తరలించారు.

చేనేత సామూహిక దీక్షలు జయప్రదం చేయండి: బాలాజీ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : చేనేత పరిశ్రమ, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, చేనేతకు కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని రద్దు చేయాలని, కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 3,4 తేదీలలో శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలో నిర్వహించతలపెట్టిన 36 గంటల సామూహిక దీక్షలలో చేనేత కార్మికులు, అనుబంధ వృత్తుల వారు పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్య క్షులు గొట్టుముక్కల బాలాజీ పిలుపునిచ్చారు. గురువారం భట్టిప్రోలులోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకు వస్తామని ఎన్నికల్లో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. శ్రీ సత్యసాయి జిల్లా చేనేత చీరలు గుట్టలు గుట్టలుగా పేరుకుపోయాయన్నారు. ఉగాది పండుగకు ముందు సహజంగా వచ్చే ముహుర్తాలు వచ్చినా అక్కడున్న నిల్వలు ఏ మాత్రం తగ్గలేదన్నారు. ధర్మవరంలో చేనేత రిజర్వేషన్ చట్టాని ఉల్లంఘించి పెద్ద ఎత్తున మరమగ్గాలపై చీరలు తయారు చేస్తున్న వాటిని అరికట్టాల్సిన అధికారులు ఆ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని బాలాజీ ఆరోపించారు. ఈ కారణంగా అక్కడి చేనేత కార్మికుల ఉపాధికి ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ నేసేందుకు మగ్గం లేదు. చీర నేసి తీసుకువెళ్ళితే కొనేవారు లేరు. ప్రతి చేనేత కుటుంబానికి 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి, ఆత్మ హత్యకు గురైన కార్మికుని రూ. 1.5 లక్షల ఎక్స్‌గ్రేషియా రూ.5 లక్షలకు పెంచాలని, చేనేతపై జీఎస్టీని రద్దు చేయాలని, చేనేత అనుబంధ వృత్తుల వారికి, షెడ్‌లో పనిచేసే నేత కార్మికులకు నేతన్న నేస్తం వర్తింప చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం ధర్మవరంలో జరుగు సామూహికలో చేనేత కార్మికులు, అనుబంధ వృత్తుల వారు పెద్ద ఎత్తున్న పాల్గొని విజయవంతం చేయాలని బాలాజీ కోరారు. ఈ సమావేశంలో చేనేత కార్మికులు కొన్నిపాటి మోహనరావు, అడిగోపుల రూపానంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్ చార్జీల భారం దుర్మార్గం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : తెలుగు నూతన సంవత్సర ఉగాది కానుకగా రాష్ట్ర ప్రజలకు జగన్ ప్రభుత్వం ఏప్రిల్ నెల నుండి యూనిట్‌కు 40 పైసలు సర్దుబాటు చార్జీల పేరుతో బాదుడుకు సిద్దమైనట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా విమర్శించారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఇందన, విద్యుత్ కొనుగోళ్ళ సర్దుబాటు పేరుతో అన్ని వర్గాలకు వేలాది కోట్ల రూపాయల భారాన్ని మోపనున్నారని అన్నారు. ఈ మేరకు విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం ఆదేశాలిచ్చినట్లు సాయిబాబా తెలిపారు. జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఇప్పటికే 6 సార్లు పెంచిన విద్యుత్ చార్జీలకు తోడు మరోసారి రాష్ట్ర ప్రజలపై ఏప్రిల్ నుండి విద్యుత్ చార్జీలు పెంచటం దుర్మార్గమని, జగన్ రెడ్డి సంక్షేమం పేరుతో ప్రజలకు ఒక చేత్తో ఇచ్చి, నాలుగు చేతులతో తిరిగి వసూలు చేసుకుంటున్నారని, రాష్ట్ర ప్రజలు ఈ రహస్యాన్ని గుర్తించాలని సాయిబాబా కోరారు. ముఖ్యమంత్రి అనుభవ రాహిత్యమే ప్రజల కష్టాలకు తార్కాణమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ మార్గాలను అన్వేషించకుండా, కేవలం అప్పుల మీద ఆధారపడి, రాష్ట్రన్ని అప్పులమయం చేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందని, ఇప్పటికే 11 లక్షల కోట్లకు చేరిన రాష్ట్ర అప్పు, ఎన్నికల నాటికి ఎన్ని లక్షల కోట్లకు చేరనుందోనన్న భయాన్ని సాయిబాబా వెలిబుచ్చారు. జరుగుతున్న ఆరాచకాలను, అక్రమాలను, అప్రజాస్వామిక విధానాలను ప్రజలు గ్రహించాలని సాయిబాబా కోరారు. మరలా రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించాలంటే అనుభవశాలి అయిన చంద్రబాబు నాయుడు పరిపాలన అవసరమని, వాస్తవాలను ప్రజలు గ్రహించాలని సాయిబాబా విజ్ఞప్తి చేశారు.

సీతారాముల జీవిత చరిత్ర ఆదర్శప్రాయం

విశాలాంధ్ర-బాపట్ల : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్, బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ దంపతులు పాల్గొని స్వామి వార్లకు పట్టు వస్త్రాలను సమర్పించి, సాంప్రదాయ బద్ధంగా మాంగల్యా ధారణ, తలంబ్రాల ఘట్టాలను నిర్వహించి కమనీయంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీరామ నవమి రోజున సీతారామ కళ్యాణ మహోత్సవంలో మొదటిసారిగా పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. శ్రీరాముడు ఆచరించిన జీవన విధానం పరిపూర్ణ మానవ జీవితానికి నిలువెత్తు నిదర్శనమని, సీతారాముల జీవిత చరిత్ర ప్రజలందరికీ ఆదర్శప్రాయమని, కరుణ, దయ, నీతి, చిత్తశుద్ధి, ప్రేమ, ధర్మం, సత్యం ఆచరించి మార్గదర్శకంగా నిలవాలని, చైత్ర శుద్ధ నవమి రోజున జరుపుకునే శ్రీరామ నవమి పండుగను ప్రతి ఇంటా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్పీ దంపతుల చేతుల మీదుగా భక్తులకు, ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రముఖ దేవాలయాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీస్ సిబ్బందిని నియమించామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ(క్రైమ్) శ్రీధర్ రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డీఎస్పీ యు.నాగరాజు, ఏఆర్ డీఎస్పీ వెంకటేశ్వరరావు, డీపీఓ ఏఓ సులోచన, ఐసీసీఆర్ ఇన్‌స్పెక్టర్ కె.రాఘవేంద్ర, ఆర్‌ఐలు శ్రీ హరిరెడ్డి, హరిబాబు, శ్రీకాంత్ నాయక్, ఆలయ ప్రధాన అర్చకులు ఎం.రమణ దీక్షితులు, ఎం.దక్షణా మూర్తి తదితరులు పాల్గొన్నారు.

భారత దేశ ఆస్తి అంబేద్కర్

విశాలాంధ్ర-చీరాల : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఏ కులానికి మతానికో చెందినవాడు కాదని భారతదేశ ఆస్తి అంబేద్కర్ అని ఆయన రాసిన రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తూ ఆయన విగ్రహాలు ధ్వంసం చేయడం దుర్మార్గ మని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని అన్నారు. గురు వారం చీరాలలో అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ జిలాని మాట్లాడుతూ రెండు రోజుల క్రితం తూర్పుగోదావరి జిల్లా తుని మండలం ముద్దాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు పగులకొట్టారని రెండ్రోజులు గడచిన నిందితులను నేటివరకు అరెస్ట్ చేయలేదని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని కులాలు మతాలకు చెందిన వ్యక్తని, ఐక్యరాజ్య సమితి సైతం ఆయనను ప్రపంచ మేధావిగా గుర్తించిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు అంబేద్కర్ విగ్రహాన్ని పగులకొట్టిన వ్యక్తులను అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ ఖాదర్, షేక్ ఇబ్బని, షేక్ బుజ్జి, షేక్ జిలాని, భాష, షేక్ మహబూబ్ బాషా, షేక్ కాలేష, లారా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

విశాలాంధ్ర-చీరాల : చీరాల మండల పరిధిలో పండుగనాడు రెండు వేర్వేరు చోట్ల ప్రమాదాలతో రోడ్లు నెత్తుటి ధారలుగా మారాయి. వివరాల్లోకి వెళితే చీరాల హరిప్రసాద్ నగర్‌కి చెందిన వడ్లమూడి సుబ్బారావు(48) పట్టణంలోని ఓ ప్రయివేట్ వైద్యశాలలో పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య లక్ష్మీ పాప, బాబు సంతానం. అయితే బుధవారం రాత్రి మండల పరిధిలోని గవినివారిపాలెంలో భార్య పుట్టింటికి ఒక్కడే ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి పిట్టువారి పాలెం మీదుగా ఇంటికి వస్తుండగా పిట్టువారి పాలెం-గవినివారి పాలెం రోడ్డు మధ్య జరిగిన ప్రమాదంలో ద్విచక్ర వాహనంతో పాటు రోడ్డు ప్రక్కన గల కాలువలోకి పడిపోయి మృతిచెంది ఉన్నాడు. ఈ మేరకు సమా చారం అందుకున్న ఈపూరు పాలెం ఎస్సై జనార్ధన్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

వాడరేవు రోడ్డులో....

గురువారం ఉదయం సుమారు పది గంటల సమయంలో వాడరేవుకు చెందిన గరికిన సాగర్(18) అతని మిత్రుడు యాకోబుతో కలిసి ద్విచక్ర వాహనంపై చీరాలకు వస్తుండగా మార్గం మధ్యలోని వాకావారిపాలెం సమీపంకు రాగానే వెనుక నుంచి గుర్తుతెలియని ట్రాక్టర్ వేగంగా ఢీకొనడంతో సాగర్ అక్కడిక్కడే మృతిచెందాడు. అలాగే వెనుక కూర్చున్న యాకోబు కాలుకు తీవ్ర రక్త గాయమైంది. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు సహచరుడు యాకోబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతిపై విచారణ చేపట్టారు.

వాడవాడలా నవమి వేడుకలు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : శ్రీరామనవమి వేడుకలు బాపట్ల పట్టణంలోని పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. శ్రీరాముని నీతి తత్వం, సీతలోని గుణం మనుషులందరికి కలిగి సుఖ సంతోషాలతో జీవించాలని పుణ్య దంపతులు సీతారాముల కళ్యాణ మహోత్సవమును వాడవాడలా అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక పురపాలక సంఘము కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అన్నా ప్రగడ భాను ప్రతాప్ నేతృత్వంలో ప్రత్యేక చలువ పందిళ్ళ క్రింద సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం, రెవెన్యూ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, శానిటేషన్ విభాగం నుంచి అధికారులు కుటుంబ సమేతంగా కళ్యాణ మహో త్సవంలో పాల్గొనడం విశేషం. అలాగే బాపట్ల శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, రమాదేవి దంపతులు నియోజకవర్గ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేసిన నరేంద్ర వర్మ రాజు దంపతులు నియోజకవర్గ ప్రజలకు సీతారామ కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ దంపతులు నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి పుణ్య మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకులు గాదె వెంకటరెడ్డి, వారి కుమారుడు గాదే మధుసూదన్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు సీతారాముల తత్వాలు కలిగినటువంటి మంచి మనసులను అను గ్రహించాలని శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియ జేశారు. కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గంట అంజిబాబు నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ నియోజకవర్గ ప్రజలకు జనసేన పార్టీ తరపున శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ వైస్ చైర్మన్ సరాలశెట్టి ప్రకాష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. సాయి తేజ దెవలపర్స్ అధినేత గంట నవీన్ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు అని తెలియజేశారు. మాజీ సర్పంచ్ సంఘ అధ్యక్షులు, జీఎస్ఆర్ గ్రూప్స్ అధినేత గుంట్రెడ్డి శివ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ నాయకులు అల్లం గోపికృష్ణ, జటా శ్రీనివాసరావు, గిరిజారాణి, విమడిశెట్టి శ్రీనివాసరావు, విమర్శెట్టి అంకమ్మలు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

విశాలాంధ్ర-యద్దనపూడి : మండలంలో అనంతవరం, యద్దనపూడి, గన్నవరం, పూనూరు పోలూరు జాగర్లమూడి, గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానంలలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. గన్నవరం గ్రామంలో రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. గ్రామంలోని కేతినేని అంజమ్మ కుటుంబం ప్రత్యేకంగా తయారు చేయించిన సీతారామ లక్ష్మణుల పంచలోహ ఉత్సవ విగ్రహాలకు పూజా, కళ్యాణ మహోత్సవ కార్యక్రమం జరిగింది. దేవాలయ ప్రధాన పూజారులు దీవి సంపత్ కుమార్, రామకృష్ణ దీక్షితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. గ్రామ పెద్దలు చెన్నుపాటి బసవ రాములు, రావి అంకమ్మ చౌదరి, నర్ర దేవ సహాయ రావు, మామిళ్ళపల్లి సాయి సురేష్, ధూళిపాల రమేష్ బాబు, గోరంట్ల శివన్నారాయణ, గొట్టిపాటి సతీష్ కుమార్, కొంగ్రగుంట వీరాంజనేయులు, రవీంద్రారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేసి అత్యంత రమణీయంగా అలంకరణలతో ఈ కార్యక్రమం జరిగింది. 30 మంది దంపతులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామం మొత్తం ప్రజానీకానికి అన్నదాన కార్యక్రమం జరిగింది. అనంతవరం కార్యక్రమంలో అర్చకులు నారాయణ శ్రీనివాసచార్యులు, డీవీ హనుమత్ ప్రసాద్, డీవీ రాంగోపాల్ ఆచార్యులు విశేషంగా పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

సీతారాముల కళ్యాణ మహోత్సవాలు

విశాలాంధ్ర-పామూరు : శ్రీరామనవమి సందర్భంగా శ్రీ కోదండ రామస్వామి దేవాలయాలలో గురువారం సీతారాముల కళ్యాణ మహోత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. పట్టణంలోని రాచూరు వారి వీధిలో, సిఎస్పురం రోడ్డు లోనీ శ్రీ కోదండరామ స్వామి దేవాలయాలలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. దేవస్థానాల కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానాలు నిర్వహించారు. సిఎస్పురం రోడ్డులోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు గంగసాని హుసేన్‌రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, శివాజీ పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

సజ్జలను కలిసిన షేక్ రహంతుల్లా

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, డాక్టరేట్ అవార్డుల గ్రహీత, మృదుశీలి స్వభావి, అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి అయిన డాక్టరేట్ షేక్ రహంతుల్లా గురువారం తాడేపల్లి లోని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సజ్జల రామకృష్ణ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా గతంలో పలు ఉన్నతమైన అవార్డులు అందుకున్న డాక్టరేట్ షేక్ రహంతుల్లాను సజ్జల అభినందించారు. మున్ముందు మరెన్నో అవార్డులు తెచ్చుకోవాలని సజ్జల ఆకాంక్షించారు. రహంతుల్లా వెంట స్టేట్ జనరల్ సెక్రటరీ గులాం రసూల్ కూడా ఉన్నారు.

ధర్మబద్ధ జీవనానికి నిలువెత్తు నిర్వచనం శ్రీరాముడు

విశాలాంధ్ర - నిజాంపట్నం : ధర్మ బద్ధ జీవనానికి నిలువెత్తు నిర్వచనం శ్రీరాముడని అడవులదీవి సర్పంచ్ శొంఠి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అడవులదీవి పంచాయతీ గుణ్ణంతిప్ప గ్రామంలోని రామాలయంలో సర్పంచ్ దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో

శ్రీసీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని తిలకించి ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఇలా బతకాలి అని ఒక ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపి మనిషి జన్మకు ఉన్న విశిష్టతను చాటి చెప్పిన పురుషోత్తముడు అన్నారు. రాముడు అడుగు తీసి అడుగు వేస్తే అది ధర్మం, మరో అడుగు వేస్తే అది సత్యం, ఆయన నడక ఆయన కదలిక అంతా సత్యం ధర్మమే అందుకే రామో విగ్రహవాన్ ధర్మః అన్నారని అయన చెప్పారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని వివిధ గ్రామాలలోని రామాలయాల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని రామాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. భక్తులు ఉదయాన్నే నూతన వస్త్రాలను అలంకరించుకుని భక్తిశ్రద్ధలతో దేవాలయాలకు చేరుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి మొదలుకొని మధ్యాహ్నం వరకు అయా మండపాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ శోభ నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం పానకాలు, ప్రసాదాలు స్వీకరించారు.

వైభవంగా రాములోరి కళ్యాణం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని మండలంలోని రామ మందిరాల్లో గురువారం రాములోరి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారామ కళ్యాణాన్ని జరిపించేందుకు ఆయా గ్రామాల్లోని రామమందిరాలు, గ్రామ ప్రధాన కూడళ్ళలో నిర్వాహకులు చలువ పందిళ్ళు, షామియానాలను ఏర్పాటు చేయించారు. ఉదయం ఆయా

గ్రామాల్లో స్వామివార్ల చిత్ర పటాలు, ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించారు. ఊరేగింపు నిర్వహించిన అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మందిరాల్లో ఆశీనులు గావించి కళ్యాణ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో వేద బ్రాహ్మణులు జరిపించారు. ఆయా గ్రామాల్లోని రామమందిరాల్లో సాంప్రదాయ బద్దంగా సీతారాముల కళ్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. స్వామివార్ల కళ్యాణమహోత్సవాలలో దంపతులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు పానకం, వడపప్పులను ప్రసాదంగా పంపిణీ చేశారు. రాత్రి దేవాలయాల ఆవరణలో భజన బృందాల ఆధ్వర్యంలో భజనా కార్యక్రమాలు జరిగాయి. శ్రీరామ నవమి సందర్భంగా రామ మందిరాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడిగా సలగల చంటిబాబు

విశాలాంధ్ర-బాపట్ల : విముక్త చిరుతల కక్షి(వీసీకే) బాపట్ల జిల్లా, నియోజకవర్గ నూతన కమిటీలను గురువారం స్థానిక బాపట్ల పట్టణంలోని వీసీకే పార్టీ జిల్లా కార్యాలయంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌జే విద్యాసాగర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొమ్మతోటి మణికుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీకే పార్టీ బాపట్ల జిల్లా నూతన అధ్యక్షులుగా రేగులగడ్డ చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మార్పు దీనరాజు, కార్యదర్శిగా వీరమల్లు చంద్రమౌళిలను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ నియామక పత్రాలను అందచేశారు. అదేవిధంగా బాపట్ల శాసనసభ నియోజకవర్గ అధ్యక్షులుగా సలగల చంటిబాబు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఉప్పాల వెంకటేశ్వరరావును, మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలిగా దాసరి లక్ష్మిను, బాపట్ల పట్టణ అధ్యక్షులుగా జోగి సురేష్ బాబులను నియమిస్తూ నియామక పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌జే విద్యాసాగర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ సిద్ధాంత ప్రచారం కోసం వీసీకే పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌జే విద్యాసాగర్‌ను, ప్రచార కమిటీ కార్యదర్శి కొమ్మతోటి మణికుమార్‌లను ఘనంగా శాలువాలతో, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి, చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వంజా ముత్తయ్య, పార్టీ నాయకులు కట్టా బుజ్జి పాల్గొన్నారు.